బిలియనీర్ల జాతర

ప్రపంచవ్యాప్తంగా వారానికి నలుగురు అవతరణ

గత ఏడాది వెల్లువలా కొత్త కోటీశ్వరులు

రూ.170 లక్షల కోట్లు పెరిగిన సంపన్నుల సంపద

ఆక్స్‌ఫామ్ నివేదికలో వెల్లడి



దావోస్, జనవరి 20: ప్రపంచవ్యాప్తంగా సంపన్నుల సంపద వేగంగా పెరుగుతూపోతున్నది. కొత్త బిలియనీర్లూ అంతే స్పీడుగా పుట్టుకొస్తున్నారు. గత ఏడాది సగటున వారానికి నలుగురు బిలియనీర్లు అవతరించారని ఆక్స్‌ఫామ్ తాజా నివేదిక తెలియజేసింది మరి. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా 'టేకర్స్ నాట్ మేకర్స్' పేరిట ఆక్స్‌ఫామ్ సోమవారం ఈ నివేదికను విడుదల చేసింది. ఏటా ఈ సదస్సు తొలిరోజు అంతర్జాతీయ అసమానతలపై ఈ ప్రతిష్ఠాత్మక నివేదికను విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, ఈసారి రిపోర్టు పేరుకు తగ్గట్టుగానే.. ప్రపంచంలోని ధనికులకు, మిగతా జనాభాకు మధ్యనున్న సంపద అంతరాన్ని గట్టిగానే ఆవిష్కరించడం విశేషం.

మూడు రెట్లు వేగంగా..

2023తో పోల్చితే 2024లో ప్రపంచంలోని శ్రీమంతుల సంపద మూడు రెట్లు వేగంగా పెరగడం గమనార్హం. ప్రపంచ బిలియనీర్ల సంపద ఏకంగా ఈ ఒక్క ఏడాదే 2 లక్షల కోట్ల డాలర్లు (రూ.170 లక్షల కోట్లు) పెరిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10 మంది అత్యంత ధనవంతులు కలిసి నిరుడు రోజూ సగటున 100 మిలియన్ డాలర్లు సంపాదించారని ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది. అంతేగాక వీరి సంపదలో 99 శాతం కోల్పోయినా ఇంకా వారు బిలియనీర్లుగానే ఉండొచ్చని చెప్పు ప్రస్తుతం వారెంత ధనవంతులో చెప్పే ప్రయత్నం చేసింది. నిజానికి 2023లో రోజుకు 6.85 డాలర్ల కంటే తక్కువ ధనంతో బతుకు వెళ్లదీసిన వారు 360 కోట్ల మంది అని ప్రపంచ బ్యాంక్ గణాంకాలు చెప్తున్నాయి. ప్రపంచ జనాభాలో ఇది దాదాపు సగానికి సమానం కావడం గమనార్హం. అయితే 1990 నుంచి ఆర్థిక సంక్షోభాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పులు పెద్ద ఎత్తున ఉంటున్నా.. పేదరికంలో జీవిస్తున్నవారి సంఖ్య మాత్రం బాగానే తగ్గిందని చెప్పవచ్చంటూ ఆక్స్‌ఫామ్ పేర్కొన్నది.

లండన్‌పై పర్చినా మిగిలే ఉంటది

1765 నుంచి 1900 మధ్య సాగిన వలసవాదంలో భారత్ నుంచి బ్రిటన్‌కు చేరిన సంపద విలువ ఇప్పుడు 64.82 ట్రిలియన్ డాలర్లుగా ఉంటుందని తాజా నివేదికలో ఆక్స్‌ఫామ్ వెల్లడించింది. ఇక ఇందులో సగానికి పైగా అక్కడున్న శ్రీమంతుల్లో 10 శాతం మంది వద్దే ఉన్నదని, దాని విలువ 33.8 ట్రిలియన్ డాలర్లుగా పేర్కొన్నది. బ్రిటీష్ 50 పౌండ్ నోట్లతో లండన్ నగరం మొత్తాన్ని నాలుగుసార్లు పరిచినా ఇంకా ఆ విలువను అందుకోలేమని ఈ సందర్భంగా ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, వ్యాపారం పేరుతో భారత్‌కు వలస వచ్చిన ఆంగ్లేయులు.. ఇక్కడి అపారమైన సంపదను వారి దేశానికి కొల్లగొట్టుకుపోయారని చరిత్ర చెప్తున్న నేపథ్యంలో తాజా నివేదిక ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

ఆక్స్‌ఫామ్ నివేదిక ముఖ్యాంశాలు

- ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ సంపద విలువ 400 బిలియన్ డాలర్లను దాటేసింది. త్వరలో ట్రిలియనీర్ హోదాను కూడా మస్క్ అందుకుంటారని అంచనా.
- ప్రస్తుత పరిస్థితులనుబట్టి 2034కల్లా ప్రపంచవ్యాప్తంగా ఐదుగురు ట్రిలియనీర్లు అవతరించవచ్చు. ఏడాది క్రితం ఈ అంచనా ఒక్క ట్రిలియనీర్‌గానే ఉండటం గమనార్హం.
- 2020 నుంచి 2023 మధ్య బిలియనీర్ల సంపద రెట్టింపైంది. కరోనా ప్రభావం సంపద సృష్టిపై పెద్దగా లేదన్న అభిప్రాయాలు. అయితే ఇదే సమయంలో పేదరికంలోకి దాదాపు 500 కోట్ల జనాభా.
- ధనిక, పేద మధ్య తారతమ్యం దక్షిణాది దేశాల్లోనే ఎక్కువ. ఆఫ్రికా, ఆసియా, మిడిల్ ఈస్ట్ వంటి ప్రాంతాల్లో ఆదాయంలో 20 శాతం 1 శాతం సంపన్నుల చేతుల్లోకే వెళ్తున్నది. ఐరోపా దేశాలతో పోల్చితే ఇది రెట్టింపు.
- ప్రపంచ శ్రామిక శక్తిలో 90 శాతం కలిగిన అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ప్రపంచ ఆదాయంలో కేవలం 21 శాతాన్నే అక్కడి శ్రామికులు అందుకుంటున్నారు.
- ప్రపంచ జనాభాలో 20 శాతంగానే ఉన్న ఉత్తరాది దేశాలు ప్రపంచ సంపదలో 70 శాతాన్ని ఒడిసి పట్టుకుంటున్నాయి.
- ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి వంటి అంతర్జాతీయ సంస్థల్లో నిర్మాణాత్మక సంస్కరణలు అమలైతేనే ఆదాయ అసమానతల్ని రూపుమాపవచ్చు.

77 వేల పైకి సెన్సెక్స్

ముంబై, జనవరి 20: దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఆర్థిక, పవర్ రంగ సూచీలు ఇచ్చిన దన్నుతో సూచీలు అత్యధికంగా లాభపడ్డాయి. లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే జోష్‌లో దూసుకుపోయాయయి. ఇంట్రాడేలో 699.61 పాయింట్లు ఎగబాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరికి 454.11 పాయింట్ల లాభంతో 77,073.44 పాయింట్లకు చేరుకున్నది. మరోసూచీ నిఫ్టీ 141.55 పాయింట్లు అందుకొని 23,344.75 పాయింట్ల వద్ద స్థిరపడింది. దేశీయ మదుపరులు ఎగబడి కొనుగోళ్లు జరపడంతోపాటు అంతర్జాతీయ సూచీలు కదంతొక్కడం కూడా కలిసొచ్చిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. అంచనాలకుమించి రాణించడంతో కొటక్ మహీంద్రా బ్యాంక్ షేరు అత్యధికంగా 9 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టీపీసీ, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. మరోవైపు, ఫుడ్‌డెలివరీ యాప్ జొమాటో షేరు 3 శాతానికి పైగా పతనం చెందింది. మూడో త్రైమాసికంలో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడమే ఇందుకు కారణం. దీంతోపాటు అదానీ పోర్ట్స్, టీసీఎస్, మహీంద్రాఅండ్ మహీంద్రా, మారుతి, టాటా మోటర్స్ షేర్లు కూడా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే టెలికం అత్యధికంగా 2.18 శాతం లాభపడగా, బ్యాంకింగ్ 2.03 శాతం, పవర్ 1.39 శాతం, ఆర్థిక సేవలు 1.24 శాతం, యుటిలిటీ 1.17 శాతం, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించగా..ఆటో, ఎఫ్ఎంసీజీ రంగ షేర్లు నష్టపోయాయి.

టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటో

న్యూఢిల్లీ, జనవరి 20: ఎలక్ట్రిక్ వాహన పరిధిని మరింత విస్తరించడంలో భాగంగా టీవీఎస్ మోటర్..మరో ఎలక్ట్రిక్ ఆటోను అందుబాటులోకి తీసుకొచ్చింది. కింగ్ ఈవీ మ్యాక్స్ పేరుతో విడుదల చేసిన ఈ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనం ధర రూ.2.95 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. సింగిల్‌చార్జింగ్‌తో 179 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని కంపెనీ డైరెక్టర్, సీఈవో కేఎన్ రాధాకృష్ణన్ తెలిపారు. వ్యూహాత్మక ఈవీ వ్యాపారంలో భాగంగా ఈ నయా వాహనాన్ని విడుదల చేసినట్లు, ప్రస్తుతానికి ప్యాసింజర్ వాహనాన్ని విడుదల చేసినట్లు, భవిష్యత్తులో కార్గో వెర్షన్ కూడా అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం సంస్థ రూ.125 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా నెలకు 16 వేల యూనిట్ల ఆటోలు అమ్ముడవుతుండగా, భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉన్నదన్నారు.

స్మార్ట్ బజార్ ఫుల్ పైసా వసూల్

హైదరాబాద్, జనవరి 20: మరోసారి ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చింది స్మార్ట్‌బజార్. ఫుల్ పైసా వసూల్ పేరుతో ప్రకటించిన ఈ ప్రత్యేక ఆఫర్ ఈ నెల 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు అన్ని రకాల ఉత్పత్తులను తగ్గింపు ధరకు విక్రయిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న 900కి పైగా స్టోర్లలో ఈ ఆఫర్ అందుబాటులో ఉంచినట్లు తెలిపింది. ఐదు కిలోల బియ్యం, 3 లీటర్ల నూనె ప్యాకెట్లు కలుపుకొని రూ.799కి విక్రయిస్తున్న సంస్థ..మూడు శీతల పానియాలు కొనుగోలు చేసిన వారికి ఒక్కటి ఉచితంగా అందిస్తున్నది. అలాగే రెండు బిస్కెట్ ప్యాకెట్లపై ఒక్కటి ఫ్రీ, డిటర్జెంట్లపై 33 శాతం తగ్గింపు ధరకే విక్రయిస్తున్నది. వీటితోపాటు ఇతర ఉత్పత్తులపై రాయితీని ఇస్తున్నది.

కంట్రోల్ఎస్ డాటాసెంటర్ పార్క్

40 ఎకరాల విస్తీర్ణంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న సంస్థ

హైదరాబాద్, జనవరి 20: ప్రముఖ టెక్నాలజీ సేవల సంస్థ కంట్రోల్ఎస్..హైదరాబాద్‌లో 40 ఎకరాల స్థలంలో నూతన డాటా సెంటర్ పార్క్‌ను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించింది. నగరానికి సమీపంలోని చంద్రవెల్లి ఇండస్ట్రీయల్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఈ డాటా సెంటర్ పార్క్ సామర్థ్యం 600 మెగావాట్లు. ప్రస్తుతం సంస్థ 52 మెగావాట్ల కెపాసిటీ సామర్థ్యం కలిగివున్నది. ఈ పార్క్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 600 మెగావాట్లకు పైకి చేరుకోనున్నది. ఈ సందర్భంగా కంట్రోల్ఎస్ డాటా సెంటర్స్ లిమిటెడ్ చైర్మన్ శ్రీధర్ పిన్నపురెడ్డి మాట్లాడుతూ..భారత్‌లో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న రాష్ర్టాల్లో తెలంగాణ ముందు వరుసలో ఉన్నదని, వ్యాపార విస్తరణలో భాగంగా ఇక్కడ డాటాసెంటర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్‌లో మూడు డాటాసెంటర్లతోపాటు ముంబై, చెన్నై, బెంగళూరు, నోయిడా, కోల్‌కతాలో కూడా సెంటర్లు ఉన్నాయి. భారత్‌లో 1,300 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డాటా సెంటర్లు ఉండగా, 2026 నాటికి ఇది 1,800 మెగావాట్లకు చేరుకోనున్నదని సర్వేలు అంచనావేస్తున్నాయి. భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, ప్రాంతీయంగా డాటా సేవలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది.

జొమాటో ప్రాఫిట్ డౌన్

న్యూఢిల్లీ, జనవరి 20: ఫుడ్ డెలివరీ దిగ్గజం జొమాటో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.59 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.138 కోట్ల కంటే 57.2 శాతం తగ్గింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.3,288 కోట్ల నుంచి రూ.5,405 కోట్లకు ఎగబాకింది. నిర్వహణ ఖర్చులు రూ.3,383 కోట్ల నుంచి రూ.5,533 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. దీంతో కంపెనీ షేరు కుప్పకూలింది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు 3.14 శాతం తగ్గి రూ.240.95 వద్ద నిలిచింది.

మార్చి నుంచి నైనీబ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి

గని సమీపంలో పవర్‌ప్లాంట్ నిర్మాణానికి స్థలం ఇవ్వండి

ఒడిశా సీఎంను కోరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): ఒడిశాలోని నైనీబ్లాక్‌లో ఈ ఏడాది మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేయనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఒడిశాలోని కోణార్క్‌లో జరుగుతున్న మూడో జాతీయ మైనింగ్ సదస్సులో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నైనీ 'క్యాప్టివ్ బ్లాక్' అని, నిబంధనల ప్రకారం యాజమాన్య సంస్థ అయిన సింగరేణి అవసరాలకే బొగ్గును వాడుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. బొగ్గును మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు సరఫరా చేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే, గని నుంచి ప్లాంట్ దాదాపు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్నందున రవాణా సమస్యలు తలెత్తుతాయని, ఈ నేపథ్యంలో గని సమీపంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్టు చెప్పారు. ఇందుకు భూమిని కేటాయించాలని ఒడిశా సీఎంను భట్టి కోరారు. తద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతోపాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

కేంద్ర మంత్రికి భట్టి వినతి..

రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కోసం ఆర్థిక సాయం కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి భట్టి విక్రమార్క వినతిపత్రం సమర్పించారు. ట్రిపుల్‌ఆర్, మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, గోదావరి, మూసీ నదుల అనుసంధానం, సివరేజీ మాస్టర్ ప్లాన్, బందరు పోర్టుకు హైదరాబాద్ మధ్య ఎక్స్‌ప్రెస్ హైవే, సింగరేణికి బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు ఇతర అంశాలపై సహకారం కోరారు.

బిట్‌కాయిన్‌కు ట్రంప్ కిక్కు

ఒక్కదాని విలువ 1,09,241 డాలర్లు

వాషింగ్టన్, జనవరి 20: బిట్‌కాయిన్ విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. మునుపెన్నడూ లేనివిధంగా 1,09,241 డాలర్లు పలికింది. సోమవారం ఒక్కరోజే 5.5 శాతం పుంజుకున్నది. అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకార ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో ఈ క్రిప్టోకరెన్సీకి మార్కెట్‌లో డిమాండ్ తారాస్థాయికి చేరింది. ట్రంప్.. క్రిప్టో మార్కెట్‌కు మద్దతునిస్తున్న విషయం తెలిసిందే. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత క్రిప్టో ఇండస్ట్రీ అనుకూల విధానాలు, నిర్ణయాలుంటాయని గతంలోనే చెప్పారు.

జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో కింద పడి ఉన్న వృద్ధ రోగి భూమయ్య

సచ్చిపోతున్నా ..పట్టించుకోండి

బెడ్ పైనుంచి కిందపడిన వృద్ధుడు

గంటసేపు రోదించినా పట్టించుకోని సిబ్బంది

జగిత్యాల ఏరియా దవాఖానలో ఘటన

జగిత్యాల, జనవరి 20 : చికిత్స కోసం వచ్చిన వృద్ధుడు బెడ్ పైనుంచి కింద పడి రోదిస్తున్నా వైద్య సిబ్బంది కన్నెత్తి చూడలేదు.. సచ్చిపోతున్నా పట్టించుకోండంటూ రోదిస్తున్నా కనికరించలేదు.. జగిత్యాల ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాలు .. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేటకు చెందిన బళ్లారి భూమయ్యగౌడ్‌కు భార్య, పిల్లలు లేరు. ఇటీవల అతడు అనారోగ్యం పాలు కాగా, స్థానికులు జిల్లాకేంద్రంలోని ఏరియా దవాఖానలో చేర్పించారు. ఆదివారం రాత్రి భూమయ్య గౌడ్ బెడ్ మీద నుంచి కింద పడిపోయాడు. దీంతో అతడు ''కిందపడ్డా.. సచ్చిపోతున్నా..'' అని గంటసేపు రోదించాడు. అయినా, దవాఖాన సిబ్బంది మాత్రం పట్టించుకోలేదు. అక్కడ ఉన్న వారు గమనించి మీడియా మిత్రులకు సమాచారం అందించడంతో పాటు వైద్య సిబ్బందికి విషయం చెప్పారు. వారు వచ్చి అతడిని బెడ్‌పై పడుకోబెట్టి వైద్యం అందించారు. ఈ విషయమై దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ సుమన్‌రావు వివరణ కోరగా, భూమయ్య మానసిక పరిస్థితి సరిగాలేదని, రోగి వెంట బంధువులు ఎవరూ లేరని, బెడ్‌పై పడుకోబెట్టినా కావాలని కింద పడుకుంటున్నాడని వివరణ ఇచ్చారు. అతడిని సైకియాట్రిక్ ట్రీట్‌మెంట్‌కు రిఫర్ చేసినట్టు తెలిపారు.

పిల్లలను వేధించొద్దు..

- పేరెంట్స్‌కు విద్యాశాఖ సూచన
- 25న సర్కారు బడుల్లో పీటీఎం

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ) : ఇంట్లో పిల్లలను కొట్టడం, వేధించడం, చిన్నబుచ్చడం వారిని అభద్రతకు గురిచేస్తుందని, ఇలా చేయడం మానుకోవాలని విద్యాశాఖ తల్లిదండ్రులకు సూచించనుంది. 25న రాష్ట్రంలోని సర్కారు బడుల్లో పేరెంట్ టీచర్ సమావేశాలను నిర్వహించనుంది. సమావేశాల్లో తల్లిదండ్రులకు పిల్లల భద్రతపై అవగాహన కల్పించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. 'పిల్లల భద్రతను అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రుల పాత్ర' అన్న థీమ్‌పై సమావేశాన్ని నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చింది. ఆరోగ్య అవసరాలను పట్టించుకోకపోవడం, కొట్టడం, పెద్దల ఆశయాలను నెరవేర్చేందుకు ఒత్తిడికి గురిచేయడం వంటివి పిల్లల భద్రతకు సవాల్‌గా నిలుస్తాయని, పిల్లలు ఆటలాడటం, తగినంత విశ్రాంతి తీసుకునేలా ప్రోత్సహించాలని సూచనలివ్వనున్నారు.

మళ్లీ జోరుగా 'మల్టీలెవల్' మోసాలు

సోషల్ మీడియా ద్వారా అమాయకులకు వల

గొలుసుకట్టు వ్యాపారం పేరుతో కేటుగాళ్ల ఆగడాలు

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలు మళ్లీ పెరుగుతున్నాయి. వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్‌కేర్, గృహోపకరణాలు, క్రిప్టో కరెన్సీ అమ్మకాల పేరిట పిరమిడ్ తరహాలో ఈ మోసాలు జరుగుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని, ఎంత మంది ఏజెంట్లను చేర్పిస్తే అన్ని రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశచూపుతున్నారు. దీంతో ముందూ వెనుకా ఆలోచించకుండా ఎంతో మంది అత్యాశకు పోయి భారీగా నష్టపోతున్నారు. ఇలాంటి ఉదంతాలు నానాటికీ పెరుగుతుండటంతో మల్టీలెవల్ మార్కెటింగ్ మోసాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

సైబర్ మోసగాళ్ల కొత్త పన్నాగం

సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో కేటుగాళ్లు మల్టీలెవల్ మార్కెటింగ్‌పై కన్నేశారని, గొలుసుకట్టు వ్యాపారం పేరుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు గుప్పించి అమాయకులను మోసగిస్తున్నట్టు తెలుస్తున్నది. మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీములను నడిపే కేటుగాళ్లలో చాలా మంది విదేశాల్లోనే ఉండి పిరమిడ్ రాకెట్‌ను నడుపుతున్నారని, భారీ లాభాలతోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల వేస్తున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు చెప్తున్నారు.

అత్యాశకుపోతే మోసపోవుడే!

అతి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమేనని గ్రహించాలి. లేకుంటే మిమ్మల్ని రొంపిలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు. అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్‌లో తొలుత చేరిన వారికే లాభాలు వస్తాయి. ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్‌వర్క్‌లలో ఎవరూ చేరొద్దు. ఆయా నెట్‌వర్క్‌ల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరూ వెళ్లొద్దు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్‌లింకులు, ఏపీకే ఫైల్స్ జోలికి వెళ్లొద్దు. మోసపూరిత ప్రకటనలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 ద్వారా లేదా వాట్సప్ నంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయండి.

- శిఖా గోయెల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ

విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించుకోవాలి

- గవర్నర్ జిష్ణుదేవ్
- నాచారంలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ పార్క్ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 20 (నమస్తేతెలంగాణ) : విద్యార్థి దశలోనే సాంకేతిక, సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో తొలి చిల్డ్రన్స్ ట్రాఫిక్ పార్క్‌ను రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. రోడ్ సేఫ్టీ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

వచ్చే నెల ఢిల్లీలో 'ధూంధాం'

హైదరాబాద్, జనవరి 20 (నమస్తే తెలంగాణ): కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని కోరుతూ కవులు, కళాకారులతో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వచ్చే నెల ఢిల్లీలో 'ధూంధాం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జెరిపోతుల పరశురామ్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. కరెన్సీపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలన్న డిమాండ్‌పై సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం
1వ అంతస్తు, ''కార్పొరేట్ భవన్'', బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068,
ఫోన్ నం.లు 040-29803086/3186, ఇ-మెయిల్ :ol.hyderabad@mca.gov.in

ఫారం నెం.63
(రూల్ 148(1) చూడండి)
గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో: హైదరాబాద్ వద్ద (ప్రారంభ అధికారపరిధి)
కంపెనీల చట్టం, 1956 విషయంలో
మరియు
M/s. భాగ్యనగర్ సిల్క్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు) విషయంలో
కంపెనీ పిటీషన్ నం. 104/2006
తమ క్లెయింను నిరూపించుటకు క్రెడిటార్లకు (కార్మికులతో సహా) నోటీస్ ప్రకటన

పైన తెలిపిన కంపెనీ (లిక్విడేషన్‌లో కలదు) యొక్క క్రెడిటార్లకు (కార్మికులతో సహా) తెలియజేయునదేమనగా కంపెనీల చట్టం, 1956 సెక్షన్ 530 క్రింద ప్రాధాన్యం ఇచ్చుటకు వారి సంబంధిత పేర్లు, చిరునామాలు మరియు డెట్ లేదా క్లెయిం మరియు ఏదేని టైటిల్ వివరాలతో నిర్ణీత ఫారంలో సదరు డెట్ లేదా క్లెయింను నిరూపించు అఫిడవిట్‌తో, **21 ఫిబ్రవరి 2025న లేదా ఆలోగా అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయం, 1వ అంతస్తు, ''కార్పొరేట్ భవన్'', బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్-500068** వద్ద బట్వాడా లేదా సదరు తేదీలోగా అతనికి చేరువిధంగా అఫీషియల్ లిక్విడేటర్‌కు పోస్ట్ ద్వారా పంపించి పైన తెలిపిన కంపెనీపై వారి సంబంధిత డెట్స్ లేదా క్లెయింలను రుజువులను తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క అఫీషియల్ లిక్విడేటర్‌కు దాఖలు చేయవలసిందిగా వారికి తెలియజేయడమైనది. ఎవరేని క్రెడిటార్ పైన తెలిపిన విధంగా పరిమిత కాల వ్యవధిలోగా అతని/ ఆమె/ వారి అఫిడవిట్ రుజువును దాఖలు చేయుటలో విఫలమైతే అతని/ ఆమె/వారి డెట్ రుజువు ముందు లేదా సందర్భాన్ని బట్టి సదరు పంపిణీ నుండి డివిడెండ్ పంపిణీ ప్రయోజనం నుండి మినహాయించబడును.
అఫీషియల్ లిక్విడేటర్ నుండి వ్రాతపూర్వకంగా నోటీస్ ద్వారా అతని/ఆమె/వారి రుజువును పంపిన ఎవరేని క్రెడిటార్ (కార్మికులతో సహా) స్వయంగా లేదా అతని/ఆమె/వారి అడ్వకేట్ ద్వారా సదరు నోటీస్‌లో తెలిపిన సదరు సమయం మరియు ప్రదేశం వద్ద సదరు డెట్ లేదా క్లెయిం విచారణకు హాజరు కావలెను మరియు అతని/ఆమె/వారి డెట్ లేదా క్లెయింకు అవసరమైన తదుపరి సాక్ష్యాలను దాఖలు చేయవలెను.

తేది: 16 జనవరి 2025

సం/-
(U.K. సాహూ, ICLS)
అఫీషియల్ లిక్విడేటర్,
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం,
హైదరాబాద్

గమనిక: నోటరీ చేయబడిన రూ.20/- నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై కంపెనీల (కోర్ట్) రూల్స్, 1959 లోని రూల్ 151, 152 మరియు ఇతర వర్తించు రూల్స్ క్రింద మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా సందర్భాన్ని బట్టి ఫారం నెం.66 లేదా ఫారం నెం.67లో క్లెయింను దాఖలు చేయవలెను.

WATCH & ENJOY RELOADED VERSION IN THEATRES

మల్టిప్లెక్స్ టికెట్ ధర : 295/- 150/-, 350/- 200/-

సింగిల్ స్క్రీన్స్ టికెట్ ధర : 112/-, 90/-, 55/-,



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.00,2.00,6.00,10.00

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 8.00AM 64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond

MYTHRI THEATRES రాజధాని 70- దిల్‌సుఖ్‌నగర్ 10.30,2.30,6.30,10.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మిరజ్ సినిమాస్ - చందానగర్
Cinépolis లూలూ మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
AMR ఎఎంఆర్ - మౌలాలి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్-నారపల్లి
ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
MOVIETIME యస్ఎల్‌టి - గచ్చిబౌలి
TIVOLI టివోలి - సికింద్రాబాద్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్‌యస్2 - వరంగల్
జెమినీ ఎ/సి - వరంగల్
MYTHRI శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
MYTHRI కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం 11.00AM
సియస్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
శ్రీసాయిరాం ఎ/సి - ఖమ్మం
MYTHRI వెంకటేశ్వర - కరీంనగర్ 11.00AM
నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
శ్రీనివాస ఎ/సి- జగిత్యాల
వెంకటరమణ - సిరిపూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
శాంతి 70 ఎ/సి - మరిపెడ
రంగ ఎ/సి - కోదాడ
దర్శన్ 70 ఎ/సి - కామారెడ్డి

హిందీ వెర్షన్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX సత్వనెక్లిస్ మాల్స్ ఎ/సి - కవాడిగూడ

MYTHRI MOVIE DISTRIBUTORS LLP